## 17. డా.పి.కేశవరెడ్డి

పి. కేశవరెడ్డి మార్చ్ 10, 1946లో చిత్తూరు జిల్లాలోని తలుపులపల్లి లో ఓ రైతు కుటుంబంలో జన్మించారు. కేశవ రెడ్డి తన చుట్టూ ఉన్న సమాజంలోని హింస సన్నివేశాలను, దీని జనులు దుఃఖం జీవితాలను బాగా చూసిన మనిషి. చిన్న వయసులోనే పెద్ద ఆశయం కోసం కలం పట్టిన రచయిత.

పాండిచ్చేరి లో చదువుకుని నిజామాబాద్ లో ఉద్యోగం చేసినా, తను పుట్టిన రాయలసీమను మర్చిపోలేదు. బక్క రైతుల స్థితిగతులను గురించి ఆలోచించిన నిజాయితీపరుడు.

కేశవరెడ్డి స్మశానం దున్నేరు, ఇన్క్రెడిబుల్ గాడెస్ ( క్షుద్ర దేవత ),అతడు అడవిని జయించాడు ,రాముడుండాడు రాజ్యం ఉండాది, సిటీ బ్యూటిఫుల్, మూగవాని పిల్లనగ్రోవి, చివరి గుడిసె ,మునెమ్మ మొదలైన నవలలను రచించారు. కేశవ రెడ్డి గారి మొదటి రచన 'భగవానువాచ' రెండవ నవలిక 'బానిసలు' నాగరికత మారినా మనుషుల ఆచార సాంప్రదాయాలు మారినా

హరిజనుల వ్యవస్థకు సంబంధించినంతవరకు కాలచక్రం ఆగిపోయినట్లు ఈ నవలలో సుబ్బారాయుడు భావిస్తాడు.

స్మశానం దున్నేరు నవలలో హరిజనవాడలో ని దుర్భరమైన హరి జనజీవితం ధర్శనమిస్తుంది. అతడు అడవిని జయించాడు నవల కేశవరెడ్డి గారి నవలలన్నింటిలోకి ప్రసిద్ధి చెందింది.ఇది జీవన విజయాన్ని వేనోళ్ళ చాటిన నవల .నేటి సమాజంలో కులవృత్తులు క్రమక్రమంగా ధ్వంసమై పోతున్నాయని చూపించడం ప్రధాన ఇతివృత్తంగా రాసిన నవల రాముడుండాడు రాజ్యం ఉండాది.సంచార గిరిజన తెగ జీవిత చిత్రణ తో మానవుడి జీవితంలో చివరకు మిగిలేది ఏమిటి అని అన్వేషించిన తాత్విక నవల తాత్విక నవల చివరి గుడిసె. రైతు కి భూమికి ఉన్న గాఢమైన అనుబంధం డాక్టర్ కేశవరెడ్డి మూగవాని పిల్లనగ్రోవి నవలలో అత్యద్భుతంగా చిత్రించారు. 1960 ప్రాంతంలో రాయలసీమ రైతులు దయనీయమైన జీవితంఇందులో దర్శనమిస్తుంది. కేశవరెడ్డి గారి రచనలలో స్త్రీ పాత్రలు ఉండవు. మీ దృష్టిలో స్త్రీ లకు ప్రాధాన్యత లేదా అని ప్రశ్నించిన వారికి సమాధానంగా మునెమ్మ నవలను రచించారు. సాధారణ స్త్రీలోని

అసాధారణ శక్తి ని బయటకు తీసి కథలు నడిపిస్తారు. భర్త చనిపోయాడు అని తెలిసిన మునెమ్మ దుఃఖం తో చచ్చిపోదు. భర్త చావుకు ప్రతీకారం తీర్చుకుంటుంది. బొల్లిగిత్త సాయంతో, బతుకు నడుపుకుసేందుకు సమాయత్తమవుతుంది .

కేశవ రెడ్డి గారు దళితులు , దళిత జీవితానుభవం లేకపోయినా, దళిత సమస్యలు ,దళితులపై అవగాహనతో రచనలు చేశారు .కేశవరెడ్డి తీసుకున్న ఇతివృత్తాలు చాలా క్లిష్టమైనవి. ఈయన రచనలలో నక్సల్బరీ,ఆదివాసి, రైతాంగ పోరాటాలు ఉన్నాయి . అనేక సమస్యలపై రచనలు చేసిన డాక్టర్ పి కేశవ రెడ్డి గారు ఫిబ్రవరి 13, 2015 సంవత్సరంలో పరమపదించారు.